ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ ఆర్థికసాయం

నవాబ్‌పేట, జూలై 28 : మండలంలోని అమ్మాపూర్‌కు చెందిన ఎర్రోళ్ల రాముల మ్మ(58) కుటుంబానికి మాజీఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అండగా నిలిచారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేలు పంపిం చగా, ఆదివారం ఈ సాయాన్ని అమ్మాపూ ర్ బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుం బానికి అందించారు. కార్యక్రమంలో తా జామాజీ సర్పంచ్ సత్యం, యాదయ్య, రామస్వామి, యాదయ్య పాల్గొన్నారు.

నదీతీరంలో అప్రమత్తంగా ఉండాలి

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కృష్ణానదిలో వరద నీటిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

కృష్ణ, జూలై 28 : కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా నదీతీర ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మె ల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మం డలంలోని గుడెబల్లూర్ పరిధిలోని వాసు నగర్ వద్ద కృష్ణానదిని ఆయన పరిశీలించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్ప టికే కర్ణాటక, ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంల నుంచి భారీగా వరద వస్తున్నదని, రానున్న రెండు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర మైతే తప్పా బయటికి రావొద్దని కోరారు. వర్షం కారణంగా ఎవరికి ఇబ్బంది ఏర్పడి నా రెవెన్యూ సిబ్బందికి, పోలీస్ శాఖ డయ ల్ 100కు సమాచారం అందించాలని సూచించారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

మాగనూర్, జూలై 28 : బీఆర్ఎస్ కా ర్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ ఉండగా ఉం టుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని నేర డుగం గ్రామానికి చెందిన శంకనూర్ శీన ప్ప మృతిచెందగా, విషయం తెలుసుకున్న చిట్టెం ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

అలాగే ఉజ్జెల్లిలో బీఆర్ఎస్ నాయకుడు హన్మంతు తల్లి మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ ఎల్లారెడ్డి, రాజుల ఆశిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఊసేనప్ప, శంకరప్ప, మైబు, శంకర్‌గౌడ్, జమీల, మొ గులప్ప, బస్వరాజ్‌గౌడ్, గోపి, సీద్రంరెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మాజీ జెడ్పీటీసీ పరామర్శ

లక్ష్మణ్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకు ల), జూలై 28: అనారోగ్యంతో బాధపడుతున్న బీ ఆర్ఎస్ పార్టీ శ్రేణులను అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశే ఖర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలంలో ని శాఖాపూర్ గ్రామానికి చెందిన సర్పంచుల సం ఘం మాజీ మండలాధ్యక్షుడు జయన్నగౌడ్ సోదరుడు ఆర్ టీసీ ఉద్యోగ సంఘం నాయకుడు అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు. ఆయ నను మాజీ జెడ్పీటీసీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అదేవిధంగా మండలంలోని రాం చంద్ర పురానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సంజీవ రెడ్డి పక్షవాతంతో బాధపడుతూ మంచం పట్టాడు. అతని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అండగా ఉంటా మని ధైర్యం చెప్పారు. అదేగ్రామానికి చెందిన రాజగో పాల్‌రెడ్డి కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. వారంకిందట జరిగిన ప్రమాదంలో అక్కడే మృతిచెందిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, రైతుబంధు మాజీ మండలాధ్య క్షుడు బొక్కలపల్లి తిరుపతిరెడ్డి, జయన్నగౌడ్, కృష్ణారె డ్డి, రంగన్నగౌడ్, ఖాజాగోరి, బాల్‌రాజు, మహేశ్‌యా దవ్, రమేశ్‌తో పాటు ఆయాగ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు SGD Fashions Prop. Kadichur Anwesh, age 30 years, Occ: Business, R/o H.No.4-8-75/18, Shathavana Colony, Narayanpet Town & Dist. **Applicant / Borrower,** Kadichur Anwesh S/o Kadichur Sharanappa, age 30 years, Occ: Business, R/o H.No. 1-120, Jajapur Village, Narayanpet Dist. **Co-Borrowers / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లుమ తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేదీ నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot bearing No.2, constructed in residential plots admeasuring 367.44 Sqy.Yrds., out of Sy.No.240/a/^A/, DTLP.No.02/2024/ DTCPO / MBNR situated at Koilkonda sivar, Koilkonda Village & Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Plot No.1, **West:** Remaining part of Plot No.2, **North:** 100" Road, **South:** Plot No.3.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నిలిచిన బస్టాండ్ నిర్మాణ పనులు

● ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు

ధన్వాడ, జూలై 28: మండల కేంద్రం లో రూ.50లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులు ఏడాదిగా నిలిచిపోయాయి. మాజీ ఎమ్మె ల్యే రాజేందర్‌రెడ్డి ప్రయాణికులు పడు తున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రూ.50లక్షలు మంజూరు చేయించి ని ర్మాణ పనులు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీం తో ప్రయాణికులు బస్టాండ్ లేక అనేక ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. వర్షా కాలం కావడంతో హోటళ్లు, షాపుల వద్దకు వెళ్లి నిల్చోవాల్సి వస్తున్నదని వాపోతున్నారు. అధికారులు స్పందించి బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసి ఇబ్బం దులు తొలగించాలని ప్రజలు, ప్రయాణి కులు కోరుతున్నారు.

ధన్వాడలో నిలిచిన బస్టాండ్ పనులు

సర్టిఫికెట్ అందుకుంటున్న కరస్పాండెంట్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

సాహితీ స్కూల్‌కు ఐఎస్‌వో గుర్తింపు

భూత్పూర్, జూలై28: పట్టణంలోని సాహితీ కాన్సెప్ట్ పాఠశాలకు 9001-2015 ఐఎస్‌వో గుర్తింపు సర్టిఫికెట్ లభించింది. ఆదివారం ఎస్ఆర్ కన్సల్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.వేణు పాఠశాల కరస్పాండెంట్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్‌కు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ మండలంలో ఐఎస్‌వో సర్టిఫికెట్ లభించిన మొదటి పాఠశాల అని తెలిపారు. కార్యక్రమంలో డైరె క్టర్ సత్యం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

బాలానగర్, జూలై 28: మండలంలోని బోడజానం పేటలో ఆదివారం పోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాలతో మహిళలు, యువతులు డప్పుచప్పుళ్లు, బ్యాండు మేళాలతో ఊరేగింపుగా పోచ మ్మ ఆలయానికి చేరుకొని ముడుపులు చెల్లించారు. గుండేడులో ఎల్లమ్మ బోనాలను నిర్వహించారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవాబ్‌పేట, జూలై 28: మండలంలోని రుద్రారం పంచాయతీ పరిధిలోని రేవల్లికి చెందిన చీపుర్ల సువ ర్ణ(36) చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఆ వివరాలు.. సువర్ణ రెండేండ్ల నుంచి భర్తకు దూరంగా ఉంటోంది. ఇటీవల అనారోగ్య సమస్యలు అధికం కావడంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఇంట్లో పురుగుమందు సేవించగా, చికిత్స ని మిత్తం జిల్లా దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందు తూ ఆదివారం ఉదయం మృతిచెందినట్లు ఎస్సై పేర్కొ న్నారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నా రు. సువర్ణ సోదరుడు నరేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మక్తల్, జూలై 28 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మక్తల్ మున్సిపాలిటీలో ఆదివారం చో టుచేసుకున్నది. ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి కథనం ప్రకారం.. మక్తల్‌లోని అంబేద్కర్ నగర్‌కు చెందిన గద్వాల రమే శ్(47) మక్తల్ నుంచి నర్వ మండలం పాతర్చేడ్‌కు బైక్‌పై వెళ్తుండగా, దండు గ్రామ శివారులో జాతీయ ర హదారిపై లారీ వేగంగా ఢీకొట్టింది. తీవ్ర గాయాలై అక్క డికక్కడే మృతి చెందాడు. భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

ఆరుగురి రిమాండ్

మక్తల్, జూలై 28: పట్టణంలోని రెండు వినాయక విగ్రహ తయారీ కేంద్రాల్లో విగ్రహాలను ధ్వంసం చేసిన ఆరుగురు నిందితులను మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చి నట్లు ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పట్టణంలోని బురాన్‌గడ్డ, నారాయణపేట రోడ్డులో విగ్రహాల తయారీ కేంద్రంలో మైనర్లు విగ్రహాలను ధ్వంసంచేయగా, మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చామన్నారు. ఆరుగురికి 14రోజుల రిమాం డ్ విధించగా, స్టేట్ హోమ్‌కు తరలించామన్నారు.

పేకాటశిబిరంపై దాడులు

జడ్చర్ల, జూలై 28 : జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి సమీపంలో పేకాట ఆడుతున్న శిబిరంపై ఆదివారం జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. పేకాటరాయళ్లు కొందరు పారిపోగా, ఒకర దొరికారని, రూ.2వేల నగదుతోపాటు నాలుగు మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొ న్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ తెలిపారు.

ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలు పెంచాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 28 : పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు ఉత్సాహంగా పనిచేసి విద్యా ప్రమాణాలను పెంచాలని ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ సూచించారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని డైట్ కళా శాల లో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వ ర్యంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానిం చారు. ఈసందర్భంగా ఏ ఎంవో మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందించి ప్రభు త్వ పాఠశాల లను కాపాడాలన్నారు. అ నంతరం జీహెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్, పండిట్స్, పీడీ, పీఎస్ హెచ్ఎంలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో టీజీయూఎస్ రాష్ట్ర అధ్య క్షుడు గోవింద్‌నాయక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధారా సింగ్, హీరాలాల్, రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్, ఎంఈ వోలు వెంకట య్య, రాజునాయక్ పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ కమిటీ ఎన్నిక

ఊట్కూర్, జూలై 28 : వీరశైవ లింగాయత్ మండల క మిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అ ధ్యక్షుడిగా ప్రభులింగం, అధ్యక్షుడిగా జగదీశ్, ప్రధాన కార్య దర్శిగా పవన్‌కుమార్, కోశాధికారిగా సురేశ్‌లింగం, ఉపా ధ్యక్షులుగా బసంత్‌కుమార్, కార్యదర్శిగా నాగభూషణం, ప్రచా ర కార్యదర్శిగా అనీల్, మండల యువజన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా సురేశ్‌కుమార్, విజయ్‌కుమార్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కాకుల శివకుమా ర్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జూలై 28: నాటిన ప్రతి మొక్కను సం రక్షించాలని మహబూబ్‌నగర్ ఎమ్మె ల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ స్టేట్‌హోంలో ఆదివారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డారు. 75వ వన మహోత్సవంలో భా గంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 55 లక్షలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించ గా ఇప్పటివరకు 35 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మోనో కార్పస్ జాతికి సంబంధించిన మొక్క వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నట్లు అందిన ఫిర్యాదుల నేపథ్యంలో వాటిని తొల గించేందుకు నిర్ణయించినట్లు తెలిపా రు. వాటిస్థా నంలో ఆరోగ్యకరమైన మొక్కలు నాటేందుకు అన్నిశాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పుర చైర్మన్ ఆనంద్ గౌడ్, డీఎఫ్‌వో సత్యనారాయణ, ము న్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ వెంకటేశ్ పాల్గొన్నారు.

మొక్కకు నీళ్లు పడుతున్న ఎమ్మెల్యే, చిత్రంలో చైర్మన్, డీఎఫ్‌వో, కమిషనర్

కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డికి ఘననివాళి

పాలమూరు/మిడ్జిల్, జూలై 28 : మహబూబ్ నగర్ రూరల్ మండలం బొక్కలోనిపల్లి పరిధిలోని జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి వర్ధం తిని నిర్వహించారు. కళాశాలలోని ఆయన విగ్రహా నికి కళాశాల చైర్మన్ రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జైపాల్‌రెడ్డి ప్రోత్సా హంతో కళాశాలను స్థాపించి యాజీసీ అటానమస్ స్థాయికి తీసుకొచ్చామని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి వెంకట్రామారావు, ప్రిన్సిపాల్ సుజీవన్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం మిడ్జిల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌస్, నాయకులు బాల్‌రెడ్డి, సాయిలు, బాలయ్య ఉన్నారు.

జైపాల్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చైర్మన్ రవికుమార్

దవాఖాన పనులు వేగవంతం చేయాలి

స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, జూలై 28 : మక్తల్‌కు బీఆర్ఎస్ సర్కారులో 150 పడకల దవాఖాన మంజూరైంది. ఇందుకు సంబం ధించిన పనులను వేగవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఆదివారం మక్తల్ సమీపం లోని పంప్‌హౌస్ వద్ద దవాఖాన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని అధికారులతో కలిసి పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వం రూ.150 పడకల దవాఖాన నిర్మాణం కోసం రూ.32కోట్లు మంజూరు చేసిందన్నారు. దవాఖాన నిర్మా ణాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించి వేగ వంతం చేయాలని సూచించారు. కార్యక్ర మంలో ఏఈ సాయిమురారి, దవాఖాన సీనియర్ అసి స్టెంట్ యాదగిరి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 28 : విశ్వవిద్యాలయాలపై ప్రభు త్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని ఏబీవీపీ పాలమూరు యూనివర్సిటీ కార్యదర్శి శివ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం పీయూ పీజీ కళాశాల ఎదుట ఏబీవీపీ నా యకులు ఆందోళన చేపట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా యూనివర్సిటీలకు వెంటనే రెగ్యులర్ వీసీలను నియమించాలన్నారు. ఉప కుల పతి పోస్టు ఖాళీగా ఉండటంతో విద్యా ర్థుల సమస్యలు పట్టించుకునే వారు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పీయూకు అధిక నిధులు కేటాయించకపోవడం పేద విద్యా ర్థులకు విద్యను దూరం చేయాలనే కుట్రలో భాగమేనని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్సిటీలకు అధిక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే యూని వర్సిటీలు వేదికగా ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్య మిస్తామని హెచ్చరించారు. విశ్వవిద్యాలయాలపై 'ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఉద్యమిద్దాం' అనే గోడపత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఉపాధ్యక్షుడు జైపాల్, సంయుక్త కార్యదర్శి నగేశ్, అకాడమిక్ బ్లాక్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, శ్రీధర్, కిరణ్, రాహుల్, మహమ్మద్ అలీ, పాషా తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

ఎస్సీవర్గీకరణ చేపట్టాలని చలో ఢిల్లీ

● టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు

మరికల్, జూలై 28 : బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మూడుసార్లు అధికారం చేప ట్టినా పట్టించుకోవడం లేదని నిరసిస్తూ ఆగస్టు 5న హలో మాదిగ-చలో ఢిల్లీ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు అన్నారు. ఆది వారం మండల కేంద్రంలోని గ్రంథాలయం వద్ద కార్యక్రమానికి సంబంధించిన కరపత్రా లను విడుదల చేశారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో నాయకులు గం డి బాలరాజు, రామస్వామి, బాల రాజు, నర్సింహులు, బాలకృష్ణ, కుర్మయ్య, బాలయ్య, గోవ ర్ధన్, కొండయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడలో..

హన్వాడ, జూలై 28 : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు మాదిగ డిమాండ్ చేశారు. అదివారం మండల కేంద్రంలో ఆగస్టు 6,7తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్ర మానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేంద్ర చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పథకాలు పూర్తి స్థాయిలో దళితులకు అందడం లేదన్నారు. బీజేపీ ఎస్సీవర్గీకరణపై ఇచ్చిన మాటను నిలబె ట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, అంజిలమ్మ, నర్సింహులు, రాజు, తిరుపతయ్య, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ఎల్లుండి నుంచి కెమిస్ట్రీ ప్రాక్టికల్స్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూలై 28: ఈనెల 31 బుధవారం నుంచి ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ సెమిస్టర్-4 ప్రాక్టిక ల్స్ (ప్రయోగ పరీక్షలు) నిర్వహిస్తున్నట్లు పాలమూరు విశ్వ విద్యాలయం పరీక్షల నిర్వహణ అధికారి డా.రాజ్‌కుమార్ తెలిపారు. రెగ్యులర్, బ్యాక్‌లాగ్ విద్యార్థులకు ఈ పరీక్షలు ఎల్లుండి నుంచి వచ్చేనెల 7వ తేదీ వరకు ఉంటాయన్నారు.

ఎస్సీ హాస్టల్ వార్డెన్ బదిలీ

ధన్వాడ, జూలై 28 : ఎస్సీ హాస్టల్ వార్డెన్ విజయ్‌కుమార్ ధన్వాడ నుంచి చిన్నచింతకుంటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గుండుమాల్ నుంచి యాదయ్య ఇన్‌చా ర్జిగా బాధ్యతలు చేపట్టారు.

బీసీ సమాజ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్

నియామక పత్రం అందుకుటున్న వెంకటేష్

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 28: బీసీ సమాజ్ ఉద్యో గుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మిడ్జిల్ వెంకటేశ్‌ను నియమించినట్లు సం ఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌సాగర్ తెలిపారు. ఆదివా రం హైదరాబాద్ కార్యాలయంలో బీజీ సమాజ్ రాష్ట్ర అధ్య క్షుడు సూర్యారావు, రిటైర్డ్ డీజీపీ పూర్ణచందర్‌రావు సమక్షం లో నియామకపత్రం అందుకున్నారు.

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం

కాంస్య పతకం సాధించిన శివకుమార్

మరికల్, జూలై 28: హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ లో రెండు రోజులుగా కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన 7వ రాష్ట్ర స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో మండల కేంద్రంలోని పీస్ ఏంజిల్స్ ఉన్నత పాఠ శాల విద్యార్థి శివకుమార్ ప్రతిభ కనబర్చి కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లే శ్, ప్రిన్సిపాల్ రఘుజీవన్, ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, తిరుపతయ్య, కోచ్ వెంకటేశ్ తదితరులు అభినందించారు. జాతీయ స్థాయిలో మరింత రాణించాలన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసం

ఊట్కూర్, జూలై 28: మండలంలోని పెద్దజట్రం లో మిషన్ భగీరథ పైప్‌లైన్ ధ్వంసం కావడంతో తాగునీటి సర ఫరా నిలిచి ఇబ్బందులకు గురవుతున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. వారం కిందట ట్రాన్స్‌కో సిబ్బంది గ్రామం లో విద్యుత్ పోల్ అమర్చేందుకు యంత్రంతో పనులు చేస్తుండగా పైప్‌లైన్ ధ్వంసమై, నీరు వృథాగా పారుతుంద న్నారు. అధికారులు స్పందించి పైప్‌లైన్ మరమ్మతు చేపట్టా లని కోరుతున్నారు.

వసతిగృహాల్లో కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

విద్యార్థులతో నిరసన చేపట్టిన యాత్ర నాయకులు

హన్వాడ, జూలై 28 : సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యా ర్థులకు ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలు పెంచాలని సంక్షేమ హాస్టల్ యాత్ర జిల్లా అధ్యక్షుడు కురుమయ్య అన్నారు. సం క్షేమ హాస్టల్ యాత్రలో భాగంగా ఆదివారం మండల కేం ద్రంలో ఎస్సీ హాస్టల్‌ను నాయకులు పరిశీలించారు. హాస్టల్ ఎదుట విద్యార్థులతో నిరసన తెలిపారు. అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. జిల్లా వ్యాప్తంగా హాస్టళ్లను పరిశీలిస్తామని, ఉన్నతాధికా రులు తగిన చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేస్తామని హె చ్చరించారు. కార్యక్రమంలో యాత్ర జిల్లా కార్యదర్శి మాణి క్యరాజు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణు పాల్గొన్నారు.

ఎన్‌సీఈఆర్టీకి విద్యార్థిని ఎంపిక

ఎంపిక పత్రం అందజేస్తున్న జీహెచ్ఎం వేణుగోపాల్

నారాయణపేట రూరల్, జూలై 28 : జిల్లాలోని కేజీబీవీ, టీఆర్ఈఐఎస్, మోడల్ స్కూళ్లలో 10 తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆదివారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వ హించారు. 17 మంది విద్యార్థులు హాజరుకాగా, ఇందులో మక్తల్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి మౌనిక ఎంపి కైంది. ఈ నెల 30న హైదరాబాద్‌లో ఎన్సీఈఆర్టీ ఆధ్వర్యం లో నిర్వహించే పరీక్షకు గైడ్‌టీచర్‌తో కలిసి మౌనిక హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మౌనికతోపాటు గైడ్ టీచర్ సిందూరను డీఈవో అబ్దుల్‌ఘనీ, సైన్స్ అధికారి భానుప్ర కాశ్, హెచ్ఎం వేణుగోపాల్, సైన్స్ ఫోరం అధ్యక్షుడు కనక ప్ప, సెక్టోరల్ అధికారులు అభినందించారు.

అద్దెకు ఆర్టీసీ బస్సులు

నారాయణపేట రూరల్, జూలై 28 : నారాయణపేట, కోస్గి డిపోల పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలకు శ్రావణమాసం సందర్భంగా వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రల కోసం ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇవ్వనున్నట్లు డీఎం లక్ష్మీసుధ తెలిపారు. ఎలాంటి డిపాజిట్ లేకుండా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులు అందుబాటులో ఉన్నా యన్నారు. వివరాల కోసం 7569136620, 73828 27912 ఫోన్‌నెంబర్లను సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MQHD NAJEEB PASHA,** S/o: **AHMED MOHIUDDIN,** R/o: 1-8-16/3A, Khaleel Chowk, T.D Gutta, Mahabub Nagar - 509001, Changed My Name as **MOHAMMED NAJEEB PASHA.**

NT- MBNR

CHANGE OF NAME

★ I, **ROOPADEVI** W/o **NARAYANDA